నమస్తే తెలంగాణ



సారంగాపూర్ : మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన సంగీతకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



ఆదిలాబాద్ రూరల్: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్



సోనాల మార్కెట్‌లో టమాటలు విక్రయిస్తూ ప్రచారం చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్



ఎదులాపురం: శాంతినగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న జోగు రామ, జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి

# ప్రగతికే పట్టం కట్టాలి



ఆదిలాబాద్‌లోని మహాలక్ష్మి కాలనీలో కారు గుర్తుకు మా ఓటు అంటూ బొమ్మ కారు చూపిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



నార్నూర్‌లో నృత్యం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**పదేళ్లలో ప్రభుత్వం** చేపట్టిన ప్రగతిని చూసి పట్టం కట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రజలను కోరారు. బుధవారం ఊరూరా బీఆర్ఎస్ ప్రచారం ఊపందుకున్నది. కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాలు చేతబూని ర్యాలీలు తీస్తూ హోరెత్తిస్తున్నారు. సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇక బీఆర్ఎస్ అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే.. అండగా ఉంటామంటూ అభయమిస్తున్నారు. ఇక ఆదిలాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న, సోనాలలో బోథ్ అభ్యర్థి జాదవ్ అనిల్ , సారంగాపూర్ మండలంలో అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, తానూర్ మండలంలో ముథోల్ అభ్యర్థి విఠల్ రెడ్డి రోడ్ షోలు, సమావేశాలు నిర్వహించారు. అభివృద్ధిని చూసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక పలుచోట్ల కాంగ్రెస్, బీజేపీల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.



కుంటాల: అందకూర్‌లో ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ నేత పడకంటి రమాదేవి



నార్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎదులాపురం : రణదీవేనగర్‌లో బీఆర్ఎస్ గుర్తు కారు బొమ్మను చూపిస్తున్న నాయకులు





బోథ్‌లో సోయాబీన్ చెన్నీ పడుతున్న సర్పంచ్ సురేందర్‌యాదవ్



తాంసి: ఈవీఎం నమూనాలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ తాటిపల్లి రాజు



భీంపూర్: కామట్‌వాడలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న వైస్ఎంపీపీ



భైంసా: ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు